కుసుమంచికి జామి ఆర్య వైశ్య సంఘం సన్మానం

విశాలాంధ్ర - విజయనగరం : ఇటీవల నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ కార్పోషన్ డైరెక్టర్ కుసుమంచి సుబ్బారావు కు జిల్లా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం విజయనగరంలో ఘనంగా సన్మానం కార్యక్రమం జరిగింది. అందులో భాగంగా జామి మండల ఆర్య వైశ్య సంఘం నాయకులు ఆయనను శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు విన్నకోట సీతారామయ్య, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాపుగంటి రంజిత్ కుమార్, సీనియర్ నాయకులు పసుమర్తి శ్రీనివాసరావు, వాసవి కబ్ల్ జోన్ ఛైర్మన్ తీగెల సతీష్ కుమార్, మండల ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి కుసుమంచి సురేష్, కాపుగంటి సురేష్, బి.వేంకటేశ్వర రావు తదతరులు పాల్గొన్నారు.

సబ్ డివిజన్‌లు గ్రామస్తుల సమక్షంలోనే చేయాలి

జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశాలు

విశాలాంధ్ర - డెంకాడ : జిల్లాలో రెవిన్యూ సదస్సుల సందర్భంగా భూముల జాయింట్ ఎల్.పి.ఎం. సబ్ డివిజన్‌లకు సంబంధించిన సర్వే సమస్యలను గ్రామస్థుల సమక్షంలోనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తహశీల్దార్లకు సూచించారు. డెంకాడ మండలం ముంగినాపల్లిలో మంగళవారం నిర్వహించిన రెవిన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు రీసర్వేకు భూముల సబ్ డివిజన్ అంశాలను విన్నవించారు. దీనిపై స్పందిస్తూ ఆయా సమస్యలను రైతుల సమక్షంలోనే పరిష్కరించి సబ్ డివిజన్‌లను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని చెప్పారు. గ్రామంలో అసైన్డ్ భూములను సాగుచేస్తున్న రైతులను గుర్తించి వారికి ఆయా భూములపై పట్టాలు మంజూరు చేసేందుకు జనవరిలో జరిగే నియోజకవర్గ స్థాయి అసైన్డ్ కమిటీల్లో ప్రతిపాదించాలని కలెక్టర్ చెప్పారు. ఈ పేర్లను కమిటీలో పరిశీలించి ఆమోదించవచ్చని పేర్కొన్నారు. గ్రామంలోని పలువురు రైతులు అసైన్డ్ భూములు సాగుచేస్తున్నప్పటికీ వారి పేర్లు ప్రభుత్వ రికార్డుల్లో సాగుదారులుగా నమోదు లేనట్లు గుర్తించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జోక్యం చేసుకుంటూ గ్రామంలోని అర్హులైన అసైన్డ్ భూముల సాగుదారులను గుర్తించేందుకు ఇద్దరు లేదా ముగ్గురు సర్వేయర్లతో కమిటీ వేసి గ్రామంలోని అసైన్డ్ భూమిలో ఎవరు సాగుచేస్తున్నారో వాస్తవంగా నిర్ధారించి వారికి పట్టాలు అందజేసేందుకు ఏర్పాట్లు చేయాలని తహశీల్దార్‌కు సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో వున్న అసైన్డ్ భూమి ఎంత, ఎంతమంది సాగుదారులు వున్నారనే అంశాన్ని వివరించాలని వి.ఆర్.ఓ.ను ఆదేశించారు. గ్రామంలో 27 ఎకరాల అసైన్డ్ భూమి వుండగా దీనిలో 36 మంది రైతులు సాగుచేస్తున్నట్టు వి.ఆర్.ఓ. వివరించారు. గ్రామంలో అసైన్డ్ దారుల జాబితా చదివి వినిపించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాజెక్టుల భూసేకరణలో భూములు ఇచ్చిన రైతులకు సంబంధించి వారి నుంచి సేకరించిన భూవిస్తీర్ణం మినహాయించి సర్వే నెంబరులోని మిగిలిన భూమి సంబంధిత రైతు పేరున ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. చింతాడ నరసింహమప్పడు అనే రైతు రెవిన్యూ సదస్సులో తన సమస్యను వివరిస్తూ తన తండ్రి పేరున వున్న 3.75 ఎకరాల భూమిలో తారకరామ తీర్థసాగరం ప్రాజెక్టుకు ఒక ఎకరా ఇచ్చామని, అయితే ఆ సర్వే నెంబరులో వున్న భూమినంతటినీ ప్రాజెక్టు పేరుతో ఆన్‌లైన్‌లో చూపిస్తున్నారని వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ప్రాజెక్టుల భూసేకరణ చేసే సమయంలో భూముల సబ్ డివిజన్ చేయకపోవడం వల్ల ఈ సమస్య ఉత్పన్నమైందని, ఇదే తరహాలో గ్రామాల్లో ప్రాజెక్టులకు భూమి ఇచ్చిన ఇతర రైతులకు కూడా సమస్యలు వుండవచ్చని, ప్రాజెక్టులకు భూములు ఇచ్చిన వారందరి భూములు పరిశీలించి వారు ప్రాజెక్టుకు ఇచ్చిన భూమిని మినహాయించి మిగిలిన విస్తీర్ణాన్ని ఆ రైతుల పేరుతో సబ్ డివిజన్ నెంబర్లు కేటాయించి ఆన్ లైన్‌లో నమోదు చేయాలన్నారు. గ్రామంలో పలువురు రైతులతో, వ్యవసాయ అధికారులతో కలెక్టర్ మాట్లాడి పంటల పరిస్థితిని తెలుసుకున్నారు. గ్రామంలో వరికి దాదాపు నష్టంలేదని, అయితే మొక్కజొన్న పంట దెబ్బతిన్నట్టు రైతులు వివరించారు. మొక్కజొన్న పంటకు జరిగిన నష్టంపై ప్రభుత్వానికి నివేదించామని కలెక్టర్ చెప్పారు. కార్యక్రమంలో తహశీల్దార్ పద్మావతి, వ్యవసాయ అధికారి పి నిర్మల, రైతులు పాల్గొన్నారు.

పైడితల్లి అమ్మవారికి మధుర పదార్థాల సమర్పణ



విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి ఆల యాలకు మంగళ వారం కావడం తోభ క్తులు పోటె త్తారు. చదురు గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూలాలంకరణలు గావి ంచి పూజలు నిర్వహించారు. పైడి తల్లమ్మ వారికి తెల్లవారు జామున పంచామృతాబి, షేకం నిర్వ హించారు. భక్తులు సమర్పించిన బత్తాయి, కమలా, అరటి పండ్లు, బూరెలు, గారెలు నివేదన చేసారు. వనంగుడిలో అమ్మవారికి పూలాం లంకరణలు నిత్య పూజలు నిర్వహించారు. పంచహారతులు సేవలు జరి గాయి. దేవాలయం వద్దకు విచ్చేసిన భక్తులకు ఆలయ అర్చకులు ఏడిద వెంకటరమణ పూజారి బంటు పల్లి వెంకట్రావు ధనుంజయ పూజలు నిర్వహించారు దేవా లయం వద్దకు విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బం దులు తలెత్తకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు.

జాతీయ బాడీ బిల్డింగ్ పోటీల్లో సత్తా చాటిన నగర బాడీ బిల్డర్

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : న్యూ కుచ్ బీహార్ నార్త్ బెంగాల్లో జరిగిన జూనియర్ జాతీయ శరీర సౌష్టవ పోటీలు ఈ నెల 20, 21 తేదీల్లో నిర్వ హించారు. ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన జూనియర్లలో నగరానికి చెందిన ఏ.రాజేష్ 55 కేజీల విభాగం ద్వితీయ స్థానంలో విజేతగా నిలిచారు. విజేతలకు ఆంధ్రప్రదేశ్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ఛైర్మన్ కెఎం. వి. నాగేశ్వరరావు అధికార సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఐబిబిఎఫ్ సభ్యులు జాతీయ రిఫరీలు గురునాధరావు, రాము పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ వి.విజయకుమార్ సెక్రెటరీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

అమిత్‌షా పై రాష్ట్రపతి చర్యలు తీసుకోవాలి : సోము రాంబాబు

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : భారతదేశానికి రాజకీయ స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత భారత సమాజంలో నెలకొన్న ఆర్థిక సామాజిక రాజకీయ అసమానతలను రూపుమాపే లక్ష్యంతో స్వేచ్ఛ సమానత్వం సోదర భావంతో భారతజాతి ప్రజలందరినీ సమైక్యంగా నిలబెట్టే దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే భారత రాజ్యాంగాన్ని నిర్మించుకోవడం జరిగిందని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సోము రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో ఉన్నతమైన రాజ్యాంగంగా కొనియాడ పడుతున్న భారత రాజ్యాంగానికి నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ ను విడివిడిగా చూడడం సాధ్యం కాదని భారత ప్రజానీకానికి పూర్తిగా అగతమైనది అని అన్నారు. రాజ్యాంగ ఉల్లంఘన పార్లమెంట్ ప్రజాస్వామ్యానికి ప్రక్రియలను విఘాతం కలిగిన సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన విషయాలను పునఃశ్చరణ చేసుకోవడం అనివార్యం పార్లమెంట్లో ఇటీవల జరిగిన సందర్భంలో బాబాసాహెబ్ అంబేద్కర్ను తులనాడుతూ అవమానకరంగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మాట్లాడడం భారత ప్రజానీకాన్ని తీవ్ర దిగ్భ్రాంత్ కి గురిచేసి దేశవ్యాప్త ఆందోళనకు కారణమైందని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవానికి ఏ విధమైన అవమానం జరిగినా బహుజన సమాజ్ పార్టీ సహించదని ఆయన కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని భగవంతునికి దేశభక్తికి దైవభక్తికి మధ్య తేడా తెలియని అమిత్షా లాంటి వ్యక్తి భారతదేశానికి శాంతి భద్రతలను పరిరక్షించే కేంద్ర హెూం మంత్రిగా ఉండటానికి అనర్హుడు అని భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ను కించపరిచిన అమిత్ షా మంత్రి పదవి నుండి తప్పుకోవాలి లేదా గౌరవనీయ భారత రాష్ట్రపతి తొలగించాలి భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి పార్లమెంటులో ప్రవేశించిన అమిత్ షా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ను పార్లమెంటులో అవమానించినందుకు భారతజాతికి క్షమాపణ చెప్పి తన పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేయాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది అని ఆయన అన్నారు. భారతదేశ ప్రజలు మనోభావాలను గౌరవించి అమిత్ షా పై భారత రాష్ట్రపతి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శివ ప్రసాద్, శివ, గౌరీ పాల్గొన్నారు.

రాతి బండలతో లారీ బోల్తా : తృటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని వావిలపాడు సమీపంలోని రాతి క్రషర్ల నుండి రాతి బండలతో వెళ్తున్న లారీ ఆనంద చెరువులో ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ ప్రమాదానికి సంబంధించి గ్రామస్తులు స్థానికులు అందించిన వివరాలిలా ఉన్నాయి. స్థానిక రాతి క్వారీల నుండి అధిక రాతి బండల లోడుతో అనకాపల్లి జిల్లా రాంబిల్లి పోర్టుకు తరలిస్తుండగా ఆనంద చెరువు దగ్గర ఏదురుగా వస్తున్న లారీని తప్పించబోయి అదుపుతప్పి బోల్తా కొట్టింది.ఈ సంఘటన జరిగే సమయానికి అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం సంభవించలేదని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.లారీ డ్రైవర్‌కి స్వల్ప గాయాలతో బయటపడ్డాన్నారు. ఇదే రోడ్డులో చాలా సార్లు లారీలు అధిక లోడ్లతో రవాణా చేయడం వలన చాలాసార్లు లారీలు లోడుతో బోల్తా కొట్టిన సంఘటనలు కోకోల్లలని చెప్పకు తప్పదు. అయితే ఎన్నిసార్లు ప్రమాదాల జరిగిన లారీ డ్రైవర్లు క్రషర్ల యజమానులు అధిక లోడ్‌లు వేయడం మానలేదు. అధిక లోడ్లతో రాకపోకల సాగించి లారీలు ప్రమాదాలకు జరుగుతూనే ఉన్నాయి. అయితే వీటి నివారణకు పోలీసులు కానీ ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు చర్యలు చేపట్టకపోవడంపై వావిలపాడు నల్లబిల్లి వీలువర్తీ వెళ్ళాం వేపాడ వల్లంపూడి తదితర గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా క్వారీ లారీల ప్రమాదాలపై చర్యలు చేపట్టాలని ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

యోగ మన జీవితంలో బాగమవ్వాలి

విశాలాంధ్ర - భోగాపురం : మండలంలో బసవపాలెం అవంతి రీసెర్చ్ అండ్ టెక్నాలజికల్ అకాడమీలో మన సమాజంలో యోగ యొక్క ప్రాముఖ్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యోగా ఆధ్యాపకులు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగ మన జీవితంలో బాగమవ్వాలని ఉద్ఘాటించారు. ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా అందమైన శరీరాన్ని కూడా పొందవచ్చు యోగాలో ప్రాణా యామం చాలా ముఖ్యమైనదని, దీని వల్ల జ్ఞాపకశక్తి ఏకాగ్రత మెరుగుపడుతుందన్నారు. యోగ వలన జ్ఞానము, జ్ఞానము వలన మోక్ష సాధన చేయవచ్చని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.గోవింద్ రావు మాట్లాడుతూ రోజు యోగా సాధన చేయడం వల్ల మీ మానసిక స్థితి తక్షణమే మెరుగు పడుతుందని, రోజు యోగ చేయడం వల్ల శరీరంలో రక్తప ప్రసరణ మెరుగుపడుతుందని అన్నారు. అలాగే శరీరానికి నూతన ఉత్సాహం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అవంతి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.భాస్కరరావు, అవంతి కళాశాల ప్రతినిధి ముత్తం శెట్టి మహేష్, పరిపాలన అధికారి జి.అశోక్ కుమార్ పిడి ఎం.నరేష్ వివిధ విభాగ అధిపతులు బోదనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కరెంట్ ఛార్జీల బాదుడుపై ఈనెల 27న 'వైఎస్ఆర్‌సీపీ పోరుబాట'

విశాలాంధ్ర - గుర్ల : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరు నెలల్లోనే కరెంట్ చార్జీల రూపంలో ఏకంగా రూ.15, 485 కోట్ల భారాన్ని మోపారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్నూరు సన్యాసినాయుడు, రాష్ట్ర నాయకులు కె.వి సూర్యనారాయణ రాజు, జేసిఎస్ మండల కన్వీనర్ బెల్లాన బంగారునాయుడు, మండల పార్టీ అధ్యక్షులు జమ్ము స్వామి నాయుడు, వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు తెలిపారు. చంద్రబాబుపాలన చంద్రబాదుడుగా మారిందని అన్నారు. మంగళవారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో 'కరెంట్ చార్జీల బాదుడుపై వైఎస్ఆర్‌సీపీ పోరుబాట' కార్యక్రమంపై మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు విఫలం అయ్యారని ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను విస్మరిస్తున్నారు. కరెంట్ చార్జీలు కూడా పెంచారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.15,485 కోట్ల భారాన్ని ప్రజలపై మోపింది. అధికారంలోకి వచ్చాక నవంబర్‌లో రూ.6072 కోట్ల భారం వేశారు. జనవరి నుంచి రూ.9412 కోట్లు భారం వేశారు. పెరిగిన విద్యుత్ చార్జీలతో సామాన్య ప్రజలేకు భారం పడిందన్న ఈనెల 27వ తేదీన చీపురుపల్లి నియోజకవర్గ కేంద్రాల్లో కరెంట్ చార్జీల బాదుడుపై వైఎస్ఆర్‌సీపీ పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. గుర్ల మండల ప్రజలను భాగస్వామ్యం చేసుకుని పార్టీ శ్రేణులు ముందుకు కదలాలి. నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రాలు అందజేస్తాం. ప్రజల తరఫున వైఎస్ఆర్‌సీపీ పోరాటం చేస్తుంది. ప్రభుత్వం తక్షణం కరెంట్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి" అని తెలిపారు.

మద్యం అక్రమంగా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర - మెంటాడ : మంగళవారం మండలం లోని జయితి రోడ్డు మార్గమున మద్యమును అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని 122 మద్యం సీసాలతో పట్టు కున్నట్లు ఆంధ్ర ఎస్సై సీతారాం అన్నారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠినమైన చర్యలు చేపడతామని హెచ్చరిక జారీ చేశారు. గ్రామాలలో సిబ్బందితో కూడి అనేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నప్పటికీ ఇంకా కొంతమంది పెడచేవున పెడుతున్నారని అటువంటి వారికి శిక్షలు తప్పవని గుర్తు చేశారు. యువత మద్యం తాగి వాహనం నడపి ప్రమాదాలు కోరి తెచ్చుకోవద్దని ఆయన కోరారు.

వైయస్సార్ పోరుబాట విజయవంతం చేయండి

మాజీ ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - తెర్లాం : ఈనెల 27వ తేదీన నియోజకవర్గం స్థాయిలో అన్ని విద్యుత్ శాఖ అధికారి కార్య నిర్వహణ కార్యాలయం ముందు కరెంటు చార్జీల బాదుడిపై వైయస్సార్ పార్టీ పోరుబాట జరుగుతుందని దీనినే విజయవంతం చేయాలని మంగళవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయం ముందు బొబ్బిలి నియోజకవర్గం వైయస్సార్ పార్టీ మాజీ ఎమ్మెల్యేశంబంగి. వెంకట చిన్న అప్పలనాయుడు వాల్ పోస్టర్ను విడుదల చేశారు. ఈయనతో ఎంపీపీ ప్రతినిధి నర్సిపల్లి బాబ్జి రావు, మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు టి. సత్యం నాయుడు, మాజీ ఏఎంసి చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ సిహెచ్ సత్యనారాయణ, అప్పలరాజు, జడ్పిటిసి ప్రతినిధి జి రామారావు, డి.గదబ వలస మాజీ సర్పంచ్ వావిలపల్లి. ఆదినారాయణ పాల్గొన్నారు.

ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - విజయనగరం : జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం 50వ ఆవిర్భావ దినోత్సవాల గోడపత్రికలను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు ఆరిక చంద్రశేఖర్‌తోపాటు ఇతర నాయకులు ఇ.రామకృష్ణ, డి.సీతారాం, ఆర్ఎస్‌వి దొర, డి.సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 26,27 తేదీల్లో భద్రాచలంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుగుతాయని ఈ సందర్భంగా సంఘ నాయ కులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలం గాణాతో పాటు, ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర నుంచి కూడా ప్రతినిధులు ఈ వేడుకలకు హాజరు కానున్నారని, అందుకు తగ్గ ఏర్పాట్లను చేస్తున్నామని వివరించారు.

సత్య కళాశాల విద్యార్థికి కబడ్డిలో ద్వితీయ స్థానం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో బిఏ మొదటి సంవ త్సరం చదువుతున్న విద్యార్థినిబి. నీలిమఇటీవల ప్రకాశం జిల్లా సంతనూతలపాడు లో జరిగిన 71వ ఆంధ్ర సీనియర్ పురుషులు, మహిళలు కబడ్డీ చాంపియన్షిప్ లో విజయనగరం కబడ్డీ జట్టు లో పాల్గొని ద్వితీయ స్థానం సంపాదించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల సంచాల కులు డాక్టర్ ఎం.శశి భూషణ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి, కళాశాల ఎన్ సి సి ఆఫీసర్ కెప్టెన్ ఎం.సత్యవేణి, కళాశాల ఫిజికల్ డైరక్టర్ ఎస్ హెచ్ హెచ్ ప్రసాద్, నీలిమను అభినందించారు.

తాత నాగేశ్వరరావుకు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

విశాలాంధ్ర - పూసపాటిరేగ : మండలంలోని గోవిందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న తాత నాగేశ్వర రావుకు గుంటూరులోని డా. చివుకుహనుమంత రావు చారిటబుల్ ట్రస్టు ప్రకటించిన రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించింది. ఈమేరకు మంగళవారం గుంటూరులో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో భాగంగా నాగేశ్వరరావును ట్రస్టు నిర్వాహకులు ఘనంగా సత్కరించి ట్రస్టు ఏర్పాటు చేసిన ఎపిజె అబ్దుల్‌కలాం విజ్ఞాన్ గురు అవా ర్డును, ప్రశంసా పత్రాన్ని అందజేసారు. ప్రభుత్వ విద్యారంగానికి చేస్తున్న సేవలకు, సామాజిక సేవలనుగుర్తించి అవార్డును ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపక సభ్యులు సాంబ శివరావు, ఎవిఎస్.ప్రసాద్, హిందూ ఇంజి నీరింగ్ కళాశాల కరస్పాండెంట్ చెరువు రామకృష్ణ, ఎస్. రాజశేఖర్, పత్రి వేణ/గోపాల్ చేతుల మీదుగా అవార్డును అందజేసారు. తమ పాఠశాల ఉపాధ్యాయునికి రాష్ట్ర స్థాయి అవార్డు రావడం పట్ల గోవింద పురం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసారు.

రైతులను సకాలంలో ప్రభుత్వం ఆదుకోవాలి

జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - విజయనగరం : ఈ నెలలో అధిక వర్షాలు పడిన నేపథ్యంలో నష్టపోయిన రైతులను ప్రభుత్వం సకాలంలో ఆదుకోవాలని, తడిచిన ధాన్యాన్ని ఆర బెట్టేందుకు అవసరమైన టార్పాలిన్లను వెంట నే అందించాలని ఉమ్మడి జిల్లాల వ్యవసాయాధికారులను జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. స్థాయి సంఘ సమావేశాలు జెడ్‌పి సమావేశ మందిరంలో మంగళవారం జరిగాయి. 1,2,4,7వ స్థాయి సంఘ సమావేశాలు జెడ్‌పి ఛైర్మన్ శ్రీనివాసరావు అధ్యక్షతన, 3వ స్థాయి సంఘ సమావేశం వైస్ ఛైర్మన్ బాపూజీనాయుడు అధ్యక్షతన, 6వ స్థాయి సంఘ సమావేశం ఆ సంఘ ఛైర్‌పర్సన్ కొర్రజెన్ని సింహాచలం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల్లోని వివిధ శాఖలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఎంఎల్‌సి పెనుమత్స సురేష్ బాబు మాట్లాడుతూ తడిచిన ధాన్యం ఆరబెట్టేందుకు ఎన్ని టార్పాలిన్లు సరఫరా చేసారని వ్యవసాయాధికారులను ప్రశ్నించారు. విజయనగరం జిల్లాలో ఇప్పటివరకు 1400 టార్పాలిన్లు సరఫరా చేశామని ఇంకా 1600 టార్పాలిన్లు సరఫరా చేయాల్సిఉందని జిల్లా వ్యవసాయాధికారి తారకరరామారావు చెప్పారు. మన్యం జిల్లాలో ఇప్పటివరకు 1570 టార్పాలిన్లు సరఫరా చేసినట్లు ఆ జిల్లా వ్యవసాయాధికారి తెలిపారు. ఈ సందర్భం గా జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏయే మండలానికి ఎన్ని టార్పాలిన్లు సరఫరా చేశారో సంభందిత వాట్సాప్ గ్రూపులో పెట్టాలని, దానివల్ల పూర్తి సమాచారం అందుతుందని సూచించారు. కొర్రజన్ని సింహాచలం అధ్యక్షతన జరిగిన 6వ స్థాయి సమావేశంలో సాంఘిక సంక్షేమం, వెనుకబడిన సంక్షేమం మరియు విదేశీ విద్య మీద చర్చ జరిగింది. గార తవుడు, మామిడి శ్రీనివాసరావులు మాట్లాడుతూ గ్రామస్థాయిలో తీర్మానాలు లేకుండానే గోశాలలు కట్టడానికి అనుమతిస్తున్నారని చెప్పారు. గ్రామస్థాయి తీర్మానాలు లేకుండా వీటికి అనుమతినిస్తే చట్టపరమైన సమస్యలు వస్తాయని అధికారులకు ఛైర్మన్ శ్రీనివాసరావు సూచించారు. జలజీవన్ మిషన్ పథకంలో అమలయ్యే పనులకు ఈ నెలాఖరులోగా ఎం బుక్ లను పూర్తిచేసి పంపించాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. ఈ స్థాయిసంఘం సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలకి సంబంధించి పూర్తి నివేదికలతో రానున్న జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేసానికి హాజరుకావాలని చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. ఈ సమావేశాల్లో జెడ్పీ సీఈవో బీవి సత్యనారాయణ, ఆయా సంఘాల సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కరెంటు చార్జీల బారం వేసిన కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి

మాజీ ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - బొబ్బిలి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలు ఇచ్చిన హామీని గంగలో కలిపారని విద్యుత్ చార్జీల పెంపుపై ఈ నెల 27న వైఎస ఆర్సిపి చేపడుతున్న పోరుబాట కార్యక్రమానికి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిస్తూ సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం విలేకరులతో మాజీ ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంచబోమని ఎన్నికల్లో హామీలు అమలు చేయడంలో తీవ్రంగా విఫలం చెందారని ప్రభుత్వ తీరును విమర్శించారు. ఉన్న విద్యుత్ చార్జీలనుఅవసరమైతే విద్యుత్ చార్జీలు తగ్గిస్తానంటూ బూటకపు హామీలు గుప్పించిన చంద్రబాబు మోసం చేసారని ఆరోపించారు. వినియోగదారులే కరెంటు అమ్మేలా చేస్తానంటూ ప్రగల్భాలు పలికిన అధికారంలోకి వచ్చిన తర్వాత హామీని ఆరు నెలలు తిరగకుండానే జనం పై చార్జీల పిడుగు వేసారని, అబద్ధపు వాగ్దానాలు చేసి ప్రజలతో ఓట్లేయించుకుని మోసం చేసిన కూటమి ప్రభుత్వం కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.

జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

విశాలాంధ్ర - విజయనగరం : ఏసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ, కరుణ, సహనం, దయ, త్యాగ గుణాలు సర్వమానవాళికి అనుసరణీయమని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ పేర్కొన్నారు. ఈ గుణాలను ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవడం ద్వారా జీవితాన్ని శాంతిమయం చేసుకోవాలన్నారు. జిల్లా ప్రజలకు కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధికారుల సంఘం ఆధ్వ ర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను కలసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిషప్ డా.సత్య రాజ్ క్రీస్తు సందేశాన్ని చదివి వినిపించి అందరికీ దీవెనలు అందజేశారు. కలెక్టర్ క్రిస్మస్ కేక్‌ను కోసి జె.సి. సేతు మాధవన్‌కు అందించారు. ఈ కార్య క్రమంలో డి.ఆర్.ఓ. ఎస్.శ్రీనివాసమూర్తి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణచక్రవర్తి, సిపిఓ బాలాజీ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

శ్రీ విద్యానికేతన్ స్కూల్లో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - రాజాం : స్థానిక శ్రీ విద్యానికేతన్ స్కూల్ లో మంగళవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఛైర్మన్ గట్టి పాపారావు ఆధ్వ ర్యంలో జరిగిన వేడుకల్లో విద్యార్థులు పలు వేష ధారణలతో అలరించి ఆటపాటలతో సందడి చేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి సర్కార్ కరెంట్ బిల్లుల షాక్‌తో శీతాకాలంలోనూ ప్రజలకు ముచ్చెమటలు

విశాలాంధ్ర - చీపురుపల్లి : కూటమి సర్కార్ విధిస్తున్న కరెంటు బిల్లుల షాక్ తో శీతాకాలంలోనూ ప్రజలకు చెమటలు పట్టి స్తున్నాయని విజయనగరం జిల్లా వైస్సార్ పార్టీ ప్రచారవిభాగం (పబ్లిసిటీ వింగ్) అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, ఎంపీపీ ప్రతినిధి,మండల పార్టీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం, మాజీ జడ్పీటీసీ మీసాల వరహాల నాయుడు, యువజన విభాగం ఉపాధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణలు అన్నారు. మంగళవారం నాడు చీపురుపల్లి వై.సి.పి పార్టీ కార్యా లయంలో నిర్వహించిన పత్రికా సమా వేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వైస్సార్ పార్టీ అధ్యక్షుడు వై.యస్. జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ప్రజలపై కరెంట్ చార్జీల బాదుడు పై వై.ఎస్.ఆర్.సి.పి పోరుబాట కార్యక్రమం చీపురుపల్లి నియోజకవర్గం కేంద్రంలో ఈ నెల 27 శుక్రవారం ఉదయం 10 గంటలకు చీపురుపల్లి మండల ఆఫీస్ ఆవరణలో ఉన్న వై.యస్. రాజశేఖర రెడ్డి గారి విగ్రహం నుంచి కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. ఇప్ప టికే రూ.6,072.86 కోట్ల మేర విద్యుత్తు చార్జీల భారాన్ని మోపి హై వోల్టేజీ షాకులిచ్చిన కూటమి సర్కారు జనవరి నుంచి మరో రూ.9,412.50 కోట్ల చార్జీల భారాన్ని అదనంగా వేయ నుండటం వినియోగదారులను గజగజ వణికిస్తోంది అని అన్నారు. ఆర్నెలల్లోనే రూ.9,412.50 కోట్ల విద్యుత్తు చార్జీల భారాన్ని మోపడం.. మరోపక్క సంక్షేమ పథకాలు నిలిచిపోవడం.. నిత్యావసరాలు, కూరగాయల ధరలు ఆకాశన్నంటడంతో ప్రజలు అల్లాడుతున్నారు అని అన్నారు. 27వ తేదిన చీపురుపల్లి నియోజకవర్గం కేంద్రంలో జరిగే పెంచిన విద్యుత్ బిల్లుల మీద వైస్సార్ పార్టీ పోరుబాట కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శాసనమండలి సభ్యులు, ప్రతిపక్షనేత పెద్దలు బొత్స సత్యనారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు జిల్లా జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు గ, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, మరియు నియోజక వర్గం, 4 మండలాలకు సంబందించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యుత్ వినియోగదారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం, మాజీ జడ్పీటీసీ మీసాల వరహాల నాయుడు,జిల్లా యువజన ఉపాధ్యక్షుడు బెల్లాన వంశీ కృష్ణ, మాజీ చైర్మన్ దన్నాన జనార్దన, టౌన్ ప్రెసిడెంట్ పతివాడ రాజారావు, వైస్సార్ పార్టీ నాయకులు బెల్లాన త్రినాథ్, రఘుమండ త్రినాథ, బాణాన శ్రీనివాస రావు, రేవల్ల సత్తిబాబు, కోరుకొండ దాలయ్య, గిరిడి రామదాసు, కొమ్ము చిరంజీవి, గవిడి సురేష్, కర్రోతి ప్రసాద్, ప్రభాత్ కుమార్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

గోశాలల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలి

విశాలాంధ్ర - బాడంగి : మండలంలో మంజూరైన గోశాలల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని లబ్ధిదారులకు ఎంపీడీవో రామకృష్ణ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో గ్రామీణ ఉపాధి అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పలు గ్రామాల్లో రైతులకు 51 గోసాల మంజూరు చేయడం జరిగిందన్నారు. వీటిని వారం రోజుల్లో పూర్తి చేయా లని కోరారు. అలాగే చేపల చెరువుల గుర్తింపు ప్రక్రియను కూడా సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ప్రతి గ్రామ పంచాయతీలో అగ్రికల్చర్ అలైన్డ్ వర్క్స్‌ని గుర్తించి పని కల్పించటం,మరియు పని పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి పాలన : జనసేన ఇన్చార్జ్ విసినగిరి

విశాలాంధ్ర - చీపురుపల్లి : రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యముగా రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారాధ్యంలో ముందుకి సాగుతుందని చీపురుపల్లి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మిషన్ గిరి శ్రీనివాసరావు అన్నారు మంగళవారం నాడు మండలంలోని పీకే పాలవలస గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం ప్రజలందరికీ మంచి చేయాలని ఆలోచనతో గ్రామంలో ఉండే రెవెన్యూ పరమైన భూమి సర్వే నంబర్ లు,కొలతలు లో తేడాలున్నా, మ్యుటేషన్ లు చేర్పులు మార్పులు మరియు ఇతర ఆస్తిపాస్తుల సమస్యలన్నిటిని స్వయంగా ప్రభుత్వ సిబ్బంది గ్రామంలోకి విచ్చేసి అర్జీ లు స్వీకరించి సమస్యలను 45 రోజులలో పరిష్కారం చేసే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు అన్నారు దీన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ లు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఆంధ్ర రాష్ట్రాన్ని ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి నీ పరుగులు పెట్టిస్తూ రాష్ట్రాన్ని ఆర్థిక వృద్ధి వైపు నడివిస్తున్నారని కొనియాడారు. సకాలంలో రైతులకు ధాన్యం కొనుగోలు చేయడంలోనూ, గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పన లోను, సంక్షేమ పథకాల అమలులోను పార్టీలకతీతంగా ప్రజలందరికీ అందిస్తున్నారని కొనియాడారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ పార్టీలకతీతంగా ఉపయోగించుకోవాలని, ఎటువంటి భూ సమస్యలున్న తక్షణమే రెవెన్యూ అధికారులకు అర్జీలు సమర్పించి మీ గ్రామంలోని సమస్యలను పరిష్కారం చేసుకునే విధంగా ప్రభుత్వం వెసులుబాటు కల్పించడం మంచి ప్రభుత్వానికి నిదర్శనం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎన్ రాజారావు పికె పాలవలస తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసేట్టి అప్పలనాయుడు,వలిరెడ్డి శ్రీరాములు, జనసేన నాయకులు బైరెడ్డి మధు, భాస్కరరావు గ్రామ సర్వే గ్రామ ప్రజలు ఎన్డీఏ కూటమి నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు

చీకటిపేట గ్రామంలో పరిశుభ్రత కరువు అంటున్న ప్రజలు

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో చీకటిపేట గ్రామ సచివాలయం పరిధిలో ఉన్న చీకటిపేట గ్రామంలో వీధి సిసి రోడ్డులపై చిన్నారులకు, వృద్దులకు పొంచి ఉన్న ప్రమాదం. పట్టించుకోని పంచాయితీ సెక్రటరీ. విశాలాంధ్ర విలేకర్ తో గ్రామం లో పలువురు తెలిపిన వివరాలు మేరకు గ్రామంలో అన్ని సమస్యలే, సచివాలయం పరిధిలో ఉన్న మా గ్రామం అంతట ఎస్సీ వీధుల్లో చిన్నపిల్లలు తిరగాలంటే చాలా భయంకరంగా ఉంది . పశువులను సిసి రోడ్డులపై కట్టడం వలన చిన్నపిల్లలు కానీ, ముసలివాళ్ళు కానీ వీధుల్లో నడిచేటప్పుడు ఎక్కడ దాడి చేస్తాయి అని భయంతో బెంబేలెత్తి పోతున్నారు. అలాగే రోడ్లు, సిసి కాలువల్లోనూ పారిశుద్ధి లోపం వలన పరిశుభ్రత కరువు. వీధుల్లో ప్రజలు నడవాలంటే మంచాలు, గిన్నెలు, గడ్డికుప్పలు, ఒకటి కాదు రెండు కాదు అన్ని సమస్యలే, అలాగే వీధి కుక్కలు సంచరించి చిన్నపిల్లలు, ముసలివారు కు ప్రాణ హాని కలుగుతుంది అని భయాందోళన చెందుతున్నాం. గ్రామంలో ప్రశాంతంగా బ్రతకాలంటే చాల ఇబ్బందికరంగా ఉంది. ప్రభుత్వం మంజూరు చేసిన రొడ్డులు పై ఇలా పశువుల శాలల మార్చి ప్రజలు తిరిగేందుకు వీలు లేకుండా కొంత మంది రోడ్డులు మొత్తం ఆక్రమించుకుంటున్నారు. గ్రామం లో పెద్దలకు ఎవరికి చెప్పిన ప్రయోజనం లేకపోతుంది. ఈ సమస్య పై ఎన్ని సార్లు సచివాలయం సిబ్బంది సెక్రటరీ కి చెప్పిన ప్రయోజనం లేదు, నిమ్మకు నీరెత్తి నట్టు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికయినా ఈ గ్రామం పై మండల స్థాయి అధికారులు కానీ, జిల్లా స్థాయి అధికారులు కానీ దృష్టి పెట్టి పరిశుభ్ర పరిచి త్రాగునీటి కొరత, వీధి రోడ్డుల పై అసౌకర్యం గా ఉంచకుండా ప్రజలు తిరిగేందుకు సౌకర్యంగా ఉంచాలని పత్రికల ద్వారా అధికారులను పలువురు కోరుకుంటున్నారు.

అధికారులతో ఎంపీడీఓ సమీక్ష సమావేశం



విశాలాంధ్ర - తెర్లాం : మండల కేంద్రంలో సమావేశం భవనంలో ఎండిఓ అధ్యక్షతన సెక్రటరీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీర్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో ఎంపీడిఓ అర్.రాంబాబు మాట్లాడుతూ గ్రామ పంచాయితీలకు ఇటీవల పల్లె పండగ కార్యక్రమంలో మంజూరు అయిన సీసీ రోడ్లు పనులు ఎందుకు జాప్యం జరుగుతుంది అని, 33 పంచాయితీలలో గ్రామలకు మంజూరు అయిన సిసి రోడ్ల నిర్మాణం ఈ నెల ఆఖరికి పూర్తి చెయ్యాలని అన్నారు.ఇప్పటివరకు ఈ పనులలో అలసత్వం వహించిన ఇంజనీర్ అసిస్టెంట్లు పలువురికి షోకాజ్ నోటీసులు జారీచేయడం జరుగుతుంది అని అన్నారు.అలాగే వెల్ఫేర్ అసిస్టెంట్లు మీ మీ సచివాలయం పరిధిలో ప్రజలు కేస్ట్ సర్టిఫికెట్ల కోసం మీ దగ్గర దరఖాస్తులు పెట్టుకుండేటప్పుడు వాటిని పరిశీలించి సర్ఫికేట్లు చెయ్యవలసిన భాధ్యత మీ వెల్ఫేర్ అసిస్టెంట్లు మీదే ఉంది కదా, వీటి పై ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు అని అన్నారు. మీమీ గ్రామ సచివాలయాల్లో సెక్రటరీలోతో చర్చించి ప్రజలకు సంబంధించిన సేవలను ఎప్పటికప్పుడు పూర్తి చెయ్యాలని అన్నారు. సచివాలయం పరిధిలో పని చేస్తున్న సిబ్బందికి అటిండేషన్ లేకుండా జీతాలు ఎలా పెడుతున్నారు అని అన్నారు. అలా ఎవరికి పెట్టవద్దు అని పెడితే దానికి మీరే భాత్యత వహిస్తారు అని వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కింద స్థాయి సిబ్బంది అలసత్వం వహించకూడదు అని, గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఆటంక పరచకూడదు అని, ఎంత చెప్పినా వినకపోతే మీ పై చర్యలు తప్పవని ఎండిఓ తెలిపారు. ఎండిఓ రాంబాబుతో పాటు పంచాయితీరాజ్ జేఈ సత్యన్నారాయణ, ఏపిఓ సుశీలో పాల్గొన్నారు.

వస్తుసేవలో లోపం జరిగితే ఫోరంలో ఫిర్యాదు చేయండి : భీశెట్టి బాబ్జి

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : వస్తుసేవలో లోపం జరిగితే, కల్తీలు, మోసాలతో మిమ్మల్ని బోగస్ సంస్థలు మోసగిస్తే ఆన్ లైన్‌లో అన్యాయం జరిగితే వెంటనే జిల్లా వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసి తగిన న్యాయం పొందే అవకాశం ఉందని జిల్లా పౌరవేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి యువతకు పిలుపునిచ్చారు జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జిల్లా పౌరవేదిక ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ వి.వి.రామారెడ్డి అధ్యక్షతన మంగళవారం లెండి ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన వినియోగదారుల చైతన్య సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు 1986 డిసెంబర్ 24 ని భారత ప్రభుత్వం జాతీయ వినియోగదారుల దినోత్సవం గా ప్రకటించి చట్టాన్ని ప్రజల ముందుకు తీసుకు వచ్చిందని, 2009లో వినియోగదారుల చట్టంలో అనేక సవరణలు తీసుకువచ్చిందని, వినియోగదారుడే రాజు అనే విషయాన్ని మరిచిపోకూడదని భీశెట్టి అన్నారు. పౌర వేదిక ఉపాధ్యక్షుడు పిడకల ప్రభాకరరావు మాట్లాడుతూ జిల్లా పౌర వేదిక ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం వారోత్సవాలు నిర్విరామంగా బెస్ట్ డిగ్రీ కళాశాల, మహాలక్ష్మి డిగ్రీ కళాశాల, అదిత్యా, ఎమ్.ఎస్.ఎన్. ఏ.జి.ఎల్.కాలేజీల్లో చైతన్య సదస్సులు నిర్వహించామని విద్యార్థుల్లో చైతన్యం పెంచడమే పౌరవేదిక ఉద్దేశమని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున వినియోగదారుల చైతన్య సదస్సులు నిర్వహించాలని కోరారు ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ టి.హరిబాబు,పౌరవేదిక కార్యదర్శి తుమ్మగంటి రామ్మోహన్ రావు, పొన్నాడ కనకాచారి, ఎన్.వి.ఎన్.బ్లడ్ బ్యాంక్ అధినేత తాడేపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధి హామీ ఉద్యోగి మృతి



విశాలాంధ్ర - చీపురుపలి : చీపురుపల్లి పట్టణంలోని రామాంజనేయ కాలనీలో నివాస ముంటున్న కొన్న శంకర్రావు (40) అనే ఉపాధి హామీ పథకం కంప్యూటర్ ఆపరేటర్ మంగళవారం తెల్లవారుజామున ఆకస్మిక గుండెపోటుతో మృతి చెందారు. పూసపాటిరేగ మండల కేంద్రంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా శంకరావ్ విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం అర్ధ రాత్రి ఒంటి గంట తరువాత అస్వస్థతకు గురికావడంతో చీపురుపల్లిలోని ఆసుపత్రిలో చూపించి అనంతరం వైద్యుల సలహా మేరకు విజయనగరం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.అనంతరం అక్కడ చికిత్స పొందుతూ తెల్లవారుజామున శంకరరావు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వివరించారు. మృతునికి వివాహం కాగా భార్య నాగమణి, తండ్రి విమల ఆనంద్ ఉన్నారు. శంకర్రావు ఆకస్మిక మృతితో కుటుంబంలో విషాద ఛాయలు అమలు కున్నాయి. శంకర్రావు గతంలో తెర్లాము, చీపురుపల్లి మండలాల్లోని జాతీయ ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహించారు. చిన్న వయసులోనే శంకర్‌రా మృతి చెందడంతో కాలనీవాసులతో పాటు వారి స్వగ్రామమైన మెరక ముడుదాం మండలం బిల్లలవలస గ్రామంలో పలువురు కుటుంబ సభ్యులు మృతదేహాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు.

జ్ఞానజ్యోతి స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - రాజాం : స్థానిక అమ్మవారిగుడి వద్ద ఉన్న జ్ఞాన జ్యోతి స్కూల్ లో మంగళవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కరస్పాండెంట్ నడికుప్పల తారకేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో విద్యార్థులు పలు వేషధారణలతో అలరించారు. ఆట పాట లతో సందడి చేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వారంలోగా 1492 గృహాల నిర్మాణం పూర్తికావాలి

జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర - విజయనగరం : రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే జనవరి మొదటి వారంలో జిల్లాలో లక్ష ఇళ్లలో సామూహిక గృహప్రవేశాలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని, దీనిలో భాగంగా జిల్లాలో ఈనెలాఖరు నాటికి 4816 ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ గృహనిర్మాణ అధికారులను ఆదేశించారు. లక్ష గృహ ప్రవేశాల కోసం జిల్లాకు 4816 ఇళ్ల లక్ష్యాన్ని నిర్దేశించినట్లు కలెక్టర్ వెల్లడించారు. నిర్దేశించిన లక్ష్యంలో ఇప్పటికే 3,324 గృహాల నిర్మాణాన్ని పూర్తిచేయడం జరిగిందని, మిగిలిన 1492 గృహాలను వారం రోజుల్లోగా పూర్తిచేసి జిల్లాలో లక్ష గృహప్రవేశాల కార్యక్రమానికి సిద్ధం కావాలన్నారు. జిల్లాలోని గృహనిర్మాణ సంస్థ ఇ.ఇ., డి.ఇ., ఏ.ఇలతో కలెక్టర్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గృహనిర్మాణంపై సమీక్షించారు. 1492 ఇళ్లు కూడా శ్లాబ్ దశను దాటి పూర్తయ్యాయని, వాటిని పూర్తి చేయించి ఆన్‌లైన్‌లో సమాచారాన్ని అప్ లోడ్ చేయించాలన్నారు. సమావేశంలో గృహనిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరక్టర్ కూర్మి నాయుడు, ఇ.ఇ. శ్రీనివాస్ పాల్గొన్నారు.

వక్తృత్వ పోటీలో ఆదర్శ పాఠశాల విద్యార్థికి ద్వితీయ స్థానం

విశాలాంధ్ర - వేపాడ : జిల్లా కేంద్రమైన విజయనగరంలోని సంస్కృత పాఠశాలలో ఈనెల 22న నిర్వహించిన జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వ ర్యంలో వినియోగదారుల న్యాయ పాలనకు, వర్చువల్ విచారణలో డిజిటల్ సౌలభ్యం అనే విషయంపై నిర్వహించిన వకృత్వ పోటీల్లో వేపాడ శివారు బక్కు నాయుడుపేట ఆదర్శ పాఠశాల విద్యార్థి మైచర్ల అరవింద్ ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు తెలిపారు. వకృత్వ పోటీల్లో సత్తా చాటిన మైచర్ల అరవిందును మంగళ వారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, తదితరులు విద్యార్థిని అభినందించడంతో పాటు ప్రశంసా పత్రము నగదు బహు మతులను అందించారన్నారు. జిల్లాస్థాయిలో రాణించిన అరవింద్‌ను పాఠశాల ఉపాధ్యాయుల బృందం, ప్రిన్సిపాల్ అభినందించారు.

నేడు రాజాంలో ఎమ్మెల్యే కొండ్రు మురళి పర్యటన

విశాలాంధ్ర - రాజాం : మాజీ మంత్రి వర్యులు రా జాం నియోజక వర్గ ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ నేడు అనగా తే 25.12.2024ది బుదవారం నాడు ఉదయం 09:00 గంటలకు రాజాం ఆర్సిఎం చర్చ్ వద్ద క్రిస్మస్ వేడుకల్లో పాల్గొంటారు. ఉదయం 10:30 నిమిషాలకు పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న సిబిఎం చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొంటారు.

వినియోగదారులు తమ హక్కులను తెలుసుకోవాలి : జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్

విశాలాంధ్ర - విజయనగరం : ప్రస్తుతం ప్రపంచాన్ని శాసిస్తున్నది వినియోగదారుడేనని జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ అన్నారు. వినియోగదారులంతా తమ హక్కులను తెలుసుకోవాలని సూచించారు. జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో, జాతీయ వినియోగదారుల దినోత్సవ వేడుకలు కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జెసి సేతు మాధవన్ మాట్లాడుతూ, వినియోగదారుడే రాజు అని స్పష్టం చేశారు. వారు కొనుగోలు చేసే వస్తు, సేవలకు పూర్తిగా సంతృప్తి చెందాల్సి ఉందన్నారు. అలా సంతృప్తి చెందకపోతే, న్యాయస్థానాన్ని ఆశ్రయించి న్యాయం పొందే హక్కు ఉందని చెప్పారు. విక్రయించే వస్తువు గురించి పూర్తి సమాచారాన్ని అందజేయాల్సిన బాధ్యత తయారీదారుడిపై ఉందని స్పష్టం చేశారు. కొనుగోలు చేసేముందు వాటిని వినియోగదారులు పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. వస్తువు పరిమాణం, నాణ్యత, శుద్ధత, సామర్థ్యం పరిశీలించాలని అన్నారు. తమ హక్కుల పట్ల అవగాహన కల్పించేందుకు 1986 నుంచీ ప్రతీఏటా వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షులు, న్యాయమూర్తి ఆర్.వెంకట నాగ సుందర్ మాట్లాడుతూ, వినియోగదారుల హక్కుల గురించి వివరించారు. జిల్లా కమిషన్ పరిధిలో సుమారు రూ.50 లక్షలు వరకు విలువైన వ్యాజ్యాలను వేసే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా పరిధిలోని వినియోగదారులు తమ న్యాయం స్థానం ద్వారా పరిహారాన్ని పొందే అవకాశం ఉందని తెలిపారు. బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్, నిర్మాణం, రవాణా, గ్యాస్, విద్యుత్ తదితర రంగాలకు చెందిన సేవా లోపాలపై తమ కమిషన్‌ను ఆశ్రయించవచ్చునని సూచించారు. 2019 వినియోగదారుల హక్కుల చట్టం వచ్చిన తరువాత, వినియోగదారుడు వస్తుసేవలను ఎక్కడ కొనుగోలు చేసినప్పటికీ, తాము నివాసం ఉన్న చోటే న్యాయస్థానాన్ని ఆశ్రయించే వెసులుబాటు కలిగిందని చెప్పారు. ఈ-డాఖిల్ వెబ్ సైట్ ద్వారా కూడా కేసులు వేయవచ్చునని సూచించారు.జిల్లా వినియోగదారుల కమిషన్ సభ్యురాలు బి.శ్రీదేవి మాట్లాడుతూ, వినియోగదారుల హక్కులు, చట్టాలను వివరించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి మధుసూదనరావు మాట్లాడుతూ, వినియోగదారుల న్యాయపాలనకు వర్చువల్ విచారణ మరియు డిజిటల్ సౌలభ్యం ఇతివృత్తంగా ఈ ఏడాది వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సైబర్ క్రైమ్ ఎస్ఐ ప్రశాంత్‌కుమార్, ఐఓసి సేల్స్ ఆఫీసర్ యోగేష్‌కుమార్, జిల్లా ఔషధ నియంత్రణశాఖ ఎడి రజిత, జిల్లా ఆహార భద్రతాధికారి వెంకటరమణ, సిడిపిఓ ప్రసన్న, తూనికలు కొలతల శాఖ డిసి దామోదరనాయుడు, వాణిజ్యపన్నుల శాఖ జాయింట్ కమిషనర్ సురేష్, ఆశరా జాయింట్ సెక్రటరీ ఎం.చంద్రశేఖర్, డిసిఐసి జిల్లా కార్యదర్శి ఎస్.కామేశ్వర్రావు మాట్లాడుతూ తమ శాఖలు, సంస్థల పరంగా వినియోగదారుల హక్కులు, సేవల గురించి వివరించారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. మేలుకొలుపు మాస పత్రికను ఆవిష్కరించారు. వినియోగదారులకు అవగాహన కల్పిచేందుకు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను తిలకించారు. కార్యక్రమంలో వివిధ వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల బాదుడుపై పోరుబాట పోస్టర్ విడుదల

ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - వేపాడ/ కొత్తవలస : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రజలపై విద్యుత్ చార్జీల అదనపు భారాన్ని మోపుతున్న కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా పోరుబాట చేపట్టడం జరుగుతుందని శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం కొత్తవలస క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీల బాదుడుపై వైఎస్ఆర్సిపి పోరుబాట పోస్టర్ విడుదల చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు వరుసగా షాక్ ల మీద షాక్ లు ఇస్తుందని ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు విద్యుత్ చార్జీలు సరాసరి పెంచిందని అందుకు నిరసన తెలియజేస్తు ఈ నెల 27న జరగబోయె కరెంటు చార్జీల బాదుడపై వైయస్సార్సీపి పోరుబాట శృంగవరపుకోటలో ని దేవి గుడి దగ్గర నుండి విద్యుత్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించి అనంతరం విద్యుత్ శాఖ ఏ.డి.ఈకి వినతి పత్రం అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు గొరపల్లి శివ, కొత్తవలస మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, వేపాడ మండల పార్టీ అధ్యక్షులు మమ్ములూరి జగన్నాథం, చినరావుపల్లి సర్పంచ్ భూసాల దేముడు, కంటకాపల్లి సర్పంచ్ మదిన అప్పలరాము, పల్లా భీష్మ, వీతల కృష్ణ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన పరిష్కారంపై దృష్టి పెట్టాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర - విజయనగరం : రెవెన్యూ సదస్సుల్లో వినతులను స్వీకరించడమే కాకుండా, వాటికి నాణ్యతతో కూడిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. సదస్సుకు వెళ్లినరోజు దరఖాస్తు తీసుకున్నవెంటనే క్షేత్రస్థాయిలో విచారణ పూర్తి చేయడం ద్వారా ఆ సమస్యను తక్షణమే పరిష్కరించడం సులువు అవుతుందని సూచించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం సాయంత్రం రెవెన్యూ అధికారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, వినతుల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని చెప్పారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన వినతులను పరిష్కరించడంలో మన జిల్లా వెనుకబడి ఉందని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇకనుంచీ ప్రతిరోజూ సాయంత్రం రెవెన్యూ సదస్సులపై సమీక్ష నిర్వహించాలని జెసికి సూచించారు. సదస్సులను సక్రమంగా నిర్వహించడంతోపాటు, వచ్చిన వినతులను వెంటనే అప్‌లోడ్ చేయడం, నాణ్యతతో కూడిన పరిష్కారాన్ని చూపాలని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ మాట్లాడుతూ, ఇప్పటివరకు రెవెన్యూ సదస్సుల్లో సుమారు 4,700 వినతులు అందాయని చెప్పారు. వాటి పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు. కుల గణనకు సంబంధించి ఈ నెల 26న జాబితాలను వెల్లడించి, వాటిపై అభ్యంతరాలను స్వీకరిస్తారని, దీనిపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, ఎస్‌డిసిలు మురళీకృష్ణ, నూకరాజు, సుధారాణి, ప్రమీలాగాంధీ, ఆర్‌డిఓ రామ్మోహన్, తాసిల్దార్లు, డిటిలు, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

వల్లంపూడి, వేపాడ రెవెన్యూ సదస్సులో 17 దరఖాస్తులు

విశాలాంధ్ర - వేపాడ : మండల కేంద్రమైన వేపాడ, వల్లంపూడి జంట గ్రామల్లో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు 17 దరఖాస్తులు అందాయని తహసిల్దార్ జె.రాములమ్మ అన్నారు. ఈ దరఖాస్తులు పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు (ముటేషన్) పట్టాదారు పాస్ పుస్తకాలు ఆన్లైన్ కొరకు దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సానాపతి గణేష్, అటవీ శాఖ అధికారి రాజేశ్వరి, డిప్యూటీ, తహసిల్దార్, కే.సన్యాసినాయుడు,ఆర్ఐ.రామలక్ష్మి,మండల సర్వేయర్ గంగాధర్, సబ్ రిజిస్టర్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ కె.నూకరత్నం వీఆర్వోలు, తాతారావు, డెక్క ప్రసాదు, శ్రీనివాస్ మిరియాల ఈశ్వరరావు, బి.సన్యాసినాయుడు, అప్పారావు, అప్పల రాము, వీఆర్ఏ, గుమ్మాల రాము, సచివాలయ సర్వేయర్లు అరవిందు,నవీన్ శివ సచివాలయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెరియార్ రామస్వామికి ఘన నివాళులు

విశాలాంధ్ర - రాజాం : రాజాం బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో పెరియార్ రామస్వామి నాయక్ 51 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ముందుగా పూలమాలతో ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ రాజాం నియోజకవర్గం అధ్యక్షులు దేబారికి రామప్పదు మాట్లాడుతూ మూఢనమ్మకాలకు అర్థరహితమైన సాంప్రదాయాలను వ్యతిరేకించిన బహుజన నాయకుడని ద్రవిడనాట నాస్తిక, ఆత్మగౌరవ, స్త్రీ హక్కుల కోసం పోరాటాన్ని నడిపించినవాడు అని తమిళ భూమి మీద నిలబడి "తమిళ భాష ఒక ఆటవిక భాష" అని అనగలిగి, ఎందుకలా అనవలసి వచ్చిందో చెప్పిన ధైర్యం పెరియార్ ది. ఇప్పటికీ చాలామందికి పెరియార్ అనగానే నాస్తిక ఉద్యమం మాత్రమే గుర్తుకు వస్తుంది. కానీ ఆయన ఆలోచనలు అనంతమైన పీడనకు వ్యతిరేకంగా ఉండేవి అని ప్రశ్నించటం మొదలు పెట్టినవాడు ఎంత సామాజిక మార్పు తీసుకురాగలడో నిరూపించి చూపించిన రామస్వామి నాయకర్ జీవితం గురించి తెలుసుకోవలసినవి చాలా ఉన్నాయి అని అన్నారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బొత్స బుద్ధుడు మాట్లాడుతూ ఆయన కేవలం "దేవుడు లేడు" అనే మాట దగ్గరే ఆగిపోలేదు అని నిజానికి నాస్తికత్వం అనేది రామస్వామి చెప్పిన వాటిల్లో ఒకటి మాత్రమే. తమిళ, ఇంగ్లీష్లో పెరియార్ జీవితం మీదా, ఆయన ఆలోచనల మీద పుస్తకాలు వచ్చినా.. అవి మిగతా ప్రాంతీయ భాషల్లోకి పెద్దగా అందుబాటులోకి రాలేదు. అందుకే ఆయన సమగ్ర జీవితం మీదా, ఆయన పూర్తిస్థాయి ఆలోచనల మీదా ఇప్పటికీ చాలా అపోహలున్నాయి అని అన్నారు, వివక్షలకు వ్యతిరేకంగా, విలువల పేరుతో బానిసత్వాన్ని సమర్థించే పోకడలకు ఎదురు నిలవడం అంటే జీవితాన్నే ఉద్యమం చేసుకోవటం. ఆ ఉద్యమాన్ని రాబోయే తరాలకు అందించటం అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో తేగల మోహన్, గూనాపు తవిటయ్య, నివర్తీ తిరుపతి రావు, పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో పేకాట, కోడి పందాలపై దాడులను విస్తృతం చేయాలి : జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లాలో వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న పోలీసు అధికారులతో మాసాంతర నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్., డిసెంబరు 24న జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - గంజాయి అక్రమ రవాణ నియంత్రణలో కఠినంగా వ్యవహరించాలని, అక్రమ రవాణకు పాల్పడిన వారిని అరెస్టు చేస్తూనే, వారికి గంజాయి సరఫరా చేసిన వ్యక్తులు, మధ్యవర్తులుగా వ్యవహరించిన వారిని, ప్రధాన వ్యాపారులను గుర్తించి, ఆయా కేసుల్లో నిందితులుగా చేర్చాలన్నారు. నేరాలను నియంత్రించుటకు పగలు, రాత్రి బీట్లును వేయాలని, పెట్రోలింగును మరింత విస్తృతం చేయాలన్నారు. నేరాలు, ఈవ్ టీజింగు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలు, నిత్యం రద్దీగా ఉండే వ్యాపార కూడళ్ళ వద్ద బ్యాంకులు,కళాశాలల వద్ద గస్తీని పెంచాలన్నారు. రాత్రి గస్తీకి వెళ్ళే సిబ్బంది తప్పనిసరిగా తమ వెంట లాఠీ, విజిల్, టార్చ్ లైటు, వాహనానికి సైరన్ తప్పనిసరిగా ఉండాలన్నారు. రాత్రి సమయాల్లో అనుమానస్పదంగా తిరిగే వ్యక్తుల వేలి ముద్రలను పాపిలాన్ లైవ్ స్కానర్స్ నిక్షిప్తం చేయాలని, వారి నేర చరిత్రను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. రాత్రి 11గంటల తరువాత సహేతుకరమైన కారణం లేకుండా తిరిగే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులు ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్నట్లయితే వారి షీట్లును ఆయా ప్రాంతాలకు బదిలీ చేసి, వారిపై నిఘా పెట్టాలన్నారు. వివిధ కేసుల్లో సీజ్ చేసిన ఆస్తుల వివరాలను క్రమ పద్ధతిలో రిజిస్టరులో నమోదు చేయాలన్నారు. పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్దిష్ట సమయంలోగా పూర్తి చేసి, దర్యాప్తు వివరాలను ఆన్లైనులో నిక్షిప్తం చేయాలన్నారు. పోక్సో, రేప్ కేసుల్లో దర్యాప్తును 60 రోజుల్లో పూర్తి చేసి, న్యాయస్థానాల్లో అభియోగ పత్రాలను దాఖలు చేయాలని అధికారులను ఆదేశించారు. కేసుల దర్యాప్తు వివరాలను, డిస్పోజల్ వివరాలను ఎప్పటికప్పుడు సి.సి.టి.ఎన్.ఎస్.లో నమోదు చేయాలన్నారు. 7సం.లకు పైబడి శిక్షలు పడే కేసుల్లో అరెస్టు కాబడే నిందితుల వేలి ముద్రలను పాపిలాన్ స్కానర్స్ నందు నిక్షిప్తం చేయాలన్నారు. క్రైం ఎగెనిస్ట్ వుమన్ కేసుల్లో అలసత్వం వద్దని, ఫిర్యాదు వచ్చిన వెంటనే కేసులుగా నమోదు చేయాలన్నారు. పోలీసు స్టేషను పరిధిలో అనధికారంగా మద్యం విక్రయాలు (బెల్టు షాపులు) లేకుండా చూడాలని, క్షేత్ర స్థాయిలో నిఘా పెట్టి, బెల్టు షాపులపై కేసులు నమోదు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. సంక్రాంతి పండగ నేపథ్యంలో పేకాట, కోడి పందాలు జరగకుండా చూడాలని, ముందస్తుగా సమాచారం సేకరించి, దాడులు నిర్వహించాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది గ్రామ సందర్శనలు తరుచూ చేయాలని, ప్రజలకు వివిధ నేరాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళలు, రహదారి భద్రత, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలు పట్ల అవగాహన కల్పించాలన్నారు. నేరాలను నియంత్రించుటలో భాగంగా పోలీసు స్టేషను పరిధిలోని నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న క్రైం ప్రోన్ ఏరియాల్లోను, ముఖ్య కూడళ్ళలోను సిసి కెమెరాలను స్థానికుల సహకారంతో ఏర్పాటు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. దాబాల్లో మద్యం సరఫరా జరగకుండా చూడాలని, ఎవరైనా మద్యం సరఫరా చేస్తే వారిపై ఎన్ఫోర్స్మెంటు కేసులు నమోదు చేయాలన్నారు.వివిధ పోలీసు స్టేషన్లలో నమోదై, దర్యాప్తులో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసులు, పోక్సో కేసులు, ఎన్.డి.పి.ఎస్, మిస్సింగు, 194 బి.ఎన్.ఎస్. కేసులు, మహిళలపై జరుగుతున్న దాడుల కేసులను, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులను జిల్లా ఎస్పీ సమీక్షించి, దర్యాప్తు పెండింగులో ఉండుటకుగల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని, దర్యాప్తు పూర్తి చేయుటకు అధికారులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ దిశా నిర్దేశం చేసి, గ్రేవ్ కేసుల్లో 60 రోజుల్లోగా అభియోగ పత్రాలు దాఖలు చేయాలని అధికారులకు తెలిపారు వివిధ విధులను సమర్థవంతంగా నిర్వహించి, గంజాయి, చోరీలు నియంత్రించుటలోను, లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులను డిస్పోజ్ చేయుటలోను, దర్యాప్తు కేసులను తగ్గించుటలోను, సిసిటిఎన్ఎస్ కేసుల వివరాలను సకాలంలో అప్లోడ్ చేయుటలో ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను ప్రదానం చేసారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు, న్యాయ సలహాదారులు వై.పరశురాం, పలువురు సిఐలు, ఆర్ఐలు, వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న ఎస్సైలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిఎంఆర్ గ్రూప్ చైర్మన్ గ్రంధి మల్లికార్జున్‌రావుని కలిసిన ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర - బొబ్బిలి : పారిశ్రామికవేత్త, జీఎంఆర్ గ్రూప్ చైర్మన్ గ్రంథి మల్లికార్జున్ రావు ని మంగళవారం హైదరాబాదులో మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) బొబ్బిలి సంస్థానం మరియు కుమార్ రాజా ఆర్.వి.జి.కే.రంగారావు తో జీఎంఆర్ ఉన్న అనుబంధం గురించి జ్ఞాపకం చేసుకోవడం జరిగిందని రాష్ట్రం మరియు మన ప్రాంతం అభివృద్ధి గురించి పలు సలహాలు సూచనలు చేశారు .ఎమ్మెల్యే బేబీనాయన గారు చిత్రీకరించిన పెద్ద పులి ఫోటో ఫ్రేమ్ ను జిఎంఆర్ కి అందజేశారు.

నాణ్యమైన విద్యుత్తును ప్రజలకు అందించింది వైసీపీ ప్రభుత్వమే

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నాణ్యమైన విద్యుత్తును ప్రజలకు అందించిన ఘనత కేవలం వైసిపి ప్రభుత్వానికే దక్కిందని, సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఈనెల 27న కరెంటు చార్జీల బాదుడిపై వైసీపీ పోరుబాట కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శీను) అన్నారు.మంగళవారం ధర్మపురి వద్ద ఉన్న తన కార్యాలయంలో వీటికి సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కరెంటు చార్జీలు పెంచనని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత వరుసగా రెండవసారి విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలను మోసం చేసిన ఘనత కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబుకి దక్కిందన్నారు. అధికారం చేపట్టి ఆరు మాసాల కావస్తున్న సూపర్ సిక్స్ అని చెప్పి అనేక హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వాటిని అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నాణ్యమైన 9 విద్యుత్తును రైతులకు అందించామన్నారు. ఎస్సీ ఎస్టీలను ఆర్థికంగా ఆదుకునేందుకు 200 యూనిట్లు వాడిన వారికి ఉచిత విద్యుత్తును అందించడం జరిగిందన్నారు. రెండవసారి విద్యుత్ ఛార్జీలు పెంచి 15 వేల కోట్లు ఆర్థిక భారం ప్రజలపై వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రస్తుతం అకాల వర్షాల కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు. గతంలో తుఫాను కారణంగా నష్టపోయిన రైతుల ధాన్యాన్ని నేరుగా వారి వద్ద కొనడం జరిగిందన్నారు. ప్రస్తుతం పండిన ధాన్యమంతా కూడా దళారుల చేతుల్లోకి వెళ్ళిపోతుంది అన్నారు. రైతులను పూర్తిగా గాలికి వదిలేసారన్నారు. ఈ అకాల వర్షాల కారణంగా మొక్కజొన్న, మినుము, పెసలు రైతులు పూర్తిగా నష్టపోయారన్నారు. రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు వెంటనే నష్టపరిహారాన్ని ప్రకటించాలన్నారు.ప్రస్తుత ప్రభుత్వంకరెంటు చార్జీల బాదుడిపై. ఈనెల 27న జరిగే వైసిపి పోరుబాట కార్యక్రమంలో భాగంగా అన్ని నియోజకవర్గాల్లో జరిగే విద్యుత్ కార్యాలయాల వినతి పత్ర కార్యక్రమాలలో ఉమ్మడి జిల్లాలలో ఉండే వైసీపీ నాయకులంతా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎస్‌వివి రాజేష్, ఆసపు వేణు, పేరు బండి జైహింద్ కుమార్, గదుల సత్య లత, బంగారు నాయుడు, తదితర వైసీపీ నేతలు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ చేతుల మీదుగా గుడ్ వర్క్ సర్టిఫికెట్ పొందిన ఆంద్ర ఎస్ఐ

విశాలాంధ్ర - మెంటాడ : డిసెంబర్ 14 నేషనల్ లోకదాలత్ కార్యక్రమంలో గజపతినగరం సర్కిల్ పరిధిలో ఆంద్ర పోలీస్ స్టేషన్ కు సంబంధించి రాజీ పడదగ్గ కేసులను జిల్లాలోనే అత్యధికంగా గజపతినగరం సర్కిల్ నుండి సమస్యల పరిష్కరణకై కృషి చేసిన ఆంద్ర ఎస్సై సీతారాంను జిల్లా ఎస్పీ వకీల్ జిందాల్ అభినందిస్తూ అభినందన సర్టిఫికెట్ బహుకరించారు. రాజీపడతగిన వివిధ రకాల కేసులను మండలంలో లోక్ అదాలత్ ద్వారా సత్కార పరిష్కారం కలిగిన అనేకమంది అర్జిదారులు సంతోషం వ్యక్తం చేశారు. మండలంలోని ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

తుఫాను కారణంగా దెబ్బతినుటు వంటి మొక్కజొన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు శాస్త్రవేత్తల బృందం

విశాలాంధ్ర - డెంకాడ : మండల కేంద్రంలోని చొల్లంగి పేట గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాస్త్ర వేత్తల బృందం పర్యటించింది ఈ సందర్భంగా వారు రైతులకు పలు సూచనలు సలహాలను ఇచ్చారు. ఈ సందర్భంగా గత వారం రోజులగా కురుస్తున్నటువంటి వర్షాలకు 15 నుంచి 20 రోజుల మొక్కజొన్న పంట త్వరితగతిన కోలుకోవడానికి రైతుల తప్పనిసరిగా వర్షం నీటిని బయటికి పంపించే విధంగా బాటలు తీసుకోవాలి. 40 కేజీ యూరియా మరియు 20 కేజీ మ్యూరేట్ ఆఫ్ పొటాష్ పై పాటుగా వేసుకోవాలి. అదేవిధంగా వారం రోజులు వ్యవధిలో 2 కేజీ 19-19-19 ం ప్రోపీకొనజాల్ 500 (ఎం ఎల్) కలిపి పిచికారి చేసుకోవాలి అని కె. లక్ష్మణరావు ,ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త తెలియజేశారు.. నాగభూషణరావు,సహాయ వ్యవసాయ సంచాలకులు (విజయనగరం) వారు మాట్లాడుతూ డిసెంబర్ నెల ఆకరు వరకు పంటల బీమా ప్రీమియం చెల్లించడానికి వీలుంది. కావున మొక్కజొన్న వేసిన రైతులు .540/-ఎకరాకు, పెసలు మినుములు వేసిన పంటకు %=ం%.300/- ఎకరానికి చెప్పున తీసుకొని గ్రామ వ్యవసాయ సహాయకులు లేదా దగ్గరలోని మీ సేవ కేంద్రాల్లో చెల్లించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి నిర్మల,గ్రామ సర్పంచ్ కోరాడ కనకరాజు, వ్యవసాయ సహాయకులు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు

విశాలాంధ్ర - సబ్బవరం : భూ సమస్యలు పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు స్థానిక తాసిల్దార్ బి. చిన్నకృష్ణ అన్నారు. మండలంలోని వెదుళ్ళనరవ రెవెన్యూ గ్రామంలో మంగళవారం జరిగిన రెవిన్యూ సదస్సు లో భూ సమస్యల పై 7 అర్జీలు అంది నట్లు అయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పై వచ్చిన అర్జీలను దర్యాప్తు చేసి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 88 వ వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలు,భూ రీసర్వే డి.టి గణపతిరావు ,మండల సర్వేయర్ ఎల్. అప్పారావు, వెలుగు సర్వేయర్ రాంబాబు, వీఆర్వో ఎం. గోవిందరావు, విలేజ్ సర్వేర్లు ,పలువురు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ ప్రేమాలయం ఆధ్వర్యంలో క్రిస్మస్ కేరల్స్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఎస్ ప్రేమాలయం ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం క్రిస్మస్ కేరల్స్ కార్యక్రమం ఘనంగా జరిగింది. పాస్టర్ అలజంగి రవికుమార్ ఆధ్వర్యంలో క్రీస్తు ఆరాధకులు పట్టణంలో విధుల వెంట ఊరేగింపు నిర్వహించి క్రీస్తు గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా పాస్టర్ రవికుమార్ మాట్లాడుతూ మొదటి క్రిస్మస్ లో దేవదూతలు క్యారల్స్ పాడారని, క్రీస్తు జన్మము గూర్చి పాటలు పాడుతూ శుభవార్త ప్రపంచానికి దేవదూతలు అందించారని వివరించారు. యేసు బ్రహ్మలయం ద్వారా గత మూడు రోజులుగా ఈ ఊరేగింపు క్యారల్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని తెలిపారు. శ్రీకాకుళం సీఈఓ కే.రాజ్ కుమార్ ప్రారంభించారు. యువత వాయిద్యములు వాయిస్తూ ప్రతి గృహాన్ని దర్శించి వారికి శుభాకాంక్షలు తెలియజేసి వారి నుండి శుభములను అందుకోవడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషమని అన్నారు. ఈ కార్యక్రమంలో సువార్తమ్మ, లక్ష్మి, మేరీ రత్నం, అన్నపూర్ణ, సునీత, రవణమ్మ, విక్కీ శ్రీవల్లి, అలేఖ్య, మోడీ, గ్రేస్ సిస్టర్ సువర్ణ పాల్గొన్నారు.

స్కేటింగ్‌లో మెరుస్తున్న అక్క తమ్ముడు

విశాలాంధ్ర - భోగాపురం : 62వ రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ లో మండలంలోని దల్లిపేట పంచాయతీ బొల్లింకల పాలెం గ్రామానికి చెందిన అక్క, తమ్ముడు కార్తీక శరణ్య, లోహిత్ రెడ్డి స్వర్ణాలతో మెరి శారు. ఈ పోటీలు ఈ నెల 5 నుండి 15 వరకు తమిళనాడులోని కోయంబత్తూర్ (పొల్లాచి) జరిగిన ఆర్టిస్టిక్ స్కేటింగ్ విభాగాల్లో పసిడి పతకాలు సా ధించారు. ఇప్పటి వరకు జిల్లా,రాష్ట్ర, స్థాయిలో 45 పత కాలు కార్తీక శరణ్య,లోహిత్ రెడ్డి 28 పథకాలు సాధించి గత నిలకడగా రాణిస్తున్నారు. కోచ్‌లు సత్య నారా యణ, చిట్టి బాబు దగ్గర శిక్షణ పొందుతున్నారని అన్నారు. అంతర్జా తీయ పోటీల్లో పాల్గొని ఇండియా తరుపున ఆడాలనే లక్ష్య సాధనతో ఉన్నారని తండ్రి అప్పన్న రెడ్డి తెలిపారు.

రైతులంతా సాగు చేసిన పంటలకు పంటల బీమా చేయించుకోవాలి

విశాలాంధ్ర - బాడంగి : మండలం రేజర్ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం. మంగళ వారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ మొక్కజొన్న, అపరాల పంటలకు బీమా సౌకర్యం పొందినందకు ఈ నెల ఆఖరి వరకు సమయం ఉందన్నారు. ఈ అవకాశాన్ని రైతులంతా ఉపయోగించుకోవాలని కోరారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పంటలలో నీరు నిల్వ ఉండకుండా రైతులంతా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రస్తుతం వర్షాలు కారణంగా పంట పొలాల్లో నీరు నిలబడకుండా బయటకు పోయే ఏర్పాటు చేసుకోవాలని కోరారు. నూర్పిడి చేసిన ధాన్యం సురక్షితంగా ఉంచి రెండు రోజులు తరువాత వర్షం తగ్గిన తరువాత మిల్‌లకి పంపించాలని రైతులకు తెలియజేశారు.. పెసర మరియు మినుములకి ఎకరాకి 300 రూపాయలు మొక్క జొన్న కు. ఎకరాకు 540 రూపాయలు, వరికి 630 రూపాయలు చెల్లించాలని కోరారు. అని పూర్తి వివరాలకు వ్యవసాయ సహాయకులను సంప్రదించి భీమా చేయించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడండి

రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పంచకర్ల

విశాలాంధ్ర - పరవాడ : ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు రెవెన్యూ అధికారులకు సూచించారు. జీవీఎంసీ 79వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామాల్లో నెలకొన్న రెవిన్యూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని రమేష్ బాబు పేర్కొన్నారు. ఈ సదస్సుల్లో పెట్టుకున్న అర్జీలపై 45 రోజుల్లో అధికారులు పరిష్కారం చూపుతారని చెప్పారు. సదస్సులకు వచ్చిన ప్రతి అర్జీని నిర్లక్ష్యం చేయకుండా త్వరత గతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా ప్రభుత్వ భూములు, చెరువులు, గెడ్డలు, ఆక్రమణ కాకుండా చూడాలన్నారు. అనంతరం రెవెన్యూ అధికారులు అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్, తహసిల్దార్ అంబేద్కర్, డిప్యూటీ తహసిల్దార్ సురేష్ నాయుడు, సర్వేయర్ శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కరాటే కళ్యాణి హరికథ గానం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయం చెదురు గుడి వద్ద వేదిక పై మంగళ వారం రాత్రి ప్రముఖ హరికథా కళాకారిణి, సినీ,టీవి కళాకారిణి హరికథా చూడామణి కరాటే కళ్యాణి చే వల్లీ కళ్యాణం హరి కథా గానం భక్తులను ఆకట్టుకుంటుంది. పి.ఈశ్వరమ్మ వయొలిన్, శివకుమార్ మ్రదంగం తో సహకరించారు. దేవస్థానం ఆధ్వర్యంలో ప్రతివారం.మ జరుగుతున్న సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈసందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న భాగవతారిణి కళ్యాణిని దేవస్థానం వేద పండితులు సాయికిరణ్ శర్మ ఆలయ పండితులు వేదాశీర్వచనం చేసారు. ఆలయ ప్రధాన పూజారి బంటుపల్లి వెంకటరావు, ఆర్ఎస్ పాత్రో తదితరులు అభినందనలు చేసి సత్కరించారు.

ఫిర్యాదులు, సలహాలు, సూచనలు ఉంటే తెలియపరచగలరు

విశాలాంధ్ర - రాజాం : స్థానిక శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మ వారి గుడి ఆవరణలో మంగళవారం నాడు దేవాదాయ శాఖ ఆదేశాలు మేరకు ఈవో బి.వి.మాధవరావు ఫిర్యాదుల బాక్స్‌ను ఆలయ ప్రాంగణంలో ఉన్న గేటుకు అమర్చారు. ఈవో మాట్లాడుతూ అమ్మవారి గుడి ఆలయం వద్ద ఎటువంటి ఫిర్యా దులు కానీ సలహాలు, సూచనలు కానీ పేపర్ పై రాసి ఈ ఫిర్యాదు బాక్సులో వేసినట్లు అయితే మేము ప్రతి నెల ఫిర్యాదులు బాక్స్, నెలకు ఒకసారి ఓపెన్ చేసి ఫిర్యాదులను, ఫిర్యాదులు, సూచనలు, సలహాలను సమీసిస్తామని, అవసరమైతే ఉన్నతాధికారులకు తెలియ వరుస్తామని తెలిపారు. గుడికి వచ్చే భక్తులు గమనించగలరని తెలిపారు.

నగరంలో నూతన శాఖను తెరవనున్న యుటిఐ మ్యూచువల్ ఫండ్

విశాలాంధ్ర - విజయనగరం : భారతదేశంలోని ప్రముఖ అసెట్ మేనేజ్‌మెంట్ సంస్థల్లో ఒకటైన యుటిఐ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (యుటీఐ ఏఎంసి), ఆంధ్ర ప్రదేశ్‌లోని విజయనగరం లో లోయర్ ట్యాంక్ బండ్ రోడ్డు గాడి ఖానా వద్ద తమ యూఎఫ్‌సి నూతన శాఖని ప్రారంభించనున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. 26 డిసెంబర్ 2024న దక్షిణ, తూర్పు ఉత్తర భారతదేశం అంతటా 16 కొత్త యుటిఐ ఫైనాన్షియల్ సెంటర్‌లను (శాఖలు) ప్రారంభిస్తున్నట్లు కంపెనీ ప్రకటించిందన్నారు. ఆర్థిక చేరికను ప్రోత్సహించడానికి మ్యూచువల్ ఫండ్ పెట్టుబడుల ద్వారా ప్రధాన స్రవంతి ఆర్థిక పర్యావరణ వ్యవస్థలోకి బి30 నగరాల నుండి పెట్టుబడిదారులను తీసుకురావడానికి దేశవ్యాప్తంగా తమ పరిధిని విస్తరించాలని యుటిఐ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇమ్తియాజుర్ రెహమాన్, ఎండి మరియు సీఈఓ మాట్లాడుతూ, "మేము వ్యూహాత్మకంగా యుటిఐ ఫైనాన్షియల్‌సెంటర్‌లను ప్రారంభిస్తున్నామన్నారు. మా ఆఫరింగ్‌ల యొక్క పూర్తి శ్రేణిని వినియోగదారులకు చాలా దగ్గరగా అందుబాటులో ఉండేలా చూస్తామనన్నారు. గత కొద్ది కాలంగా మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులలో వ్యక్తిగత పెట్టుబడిదారుల భాగస్వామ్యంలో పెరుగు దల, ముఖ్యంగా బి 30 నగరాల్లో, మా విస్తరణ చాలా ప్రోత్సాహకరంగా ఉందన్నారు. ఆర్థిక సేవలను సులభతరం చేయడం, అవగాహన కల్పించడం మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులను అందరికీ అందుబాటులో ఉంచడం వంటి దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణముగా ఇవి ఉంటాయి" అని అన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్స్ ...

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం ఉషోదయ కాన్సెప్ట్ స్కూల్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సెమి క్రిస్టమస్ సెలబ్రేషన్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఏసుప్రభు, మేరీమాత ఒడిలో ఉన్న బాల యేసు విగ్రహం పూరిపాకలో గల ప్రతిమలు అనేక మందిని ఆకర్షించాయి.ఈ సందర్భంగా ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జే. రమణాజీ పాల్గొని మాట్లాడుతూ ప్రభు యేసు బోధనలు నేటి సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని "ప్రతి మతము మంచిని చేయు మంచిని పంచు"అనేటటువంటి నానుడి తో ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు దేవదూతలు రూపంలో క్రిస్మస్ తాత రూపంలో వస్త్రధారణ పలువురిని ఆకర్షించింది.. ఈ కార్యక్రమంలో ఉషోదయ డీన్ ఎస్ వి.వాసు, కళాశాల ప్రిన్సిపల్ ఎస్ ఎన్ నాయుడు వి ఎస్ ఎన్ అప్పారావు ఉషోదయ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ పి .శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రయాణికుడికి సెల్ ఫోన్ అందజేసిన ఆర్టీసీ అధికారులు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద లీల ప్రసాద్ అనే పాసింజర్ మంగళవారం విజయనగరం నుండి విశాఖ పట్నం ప్రయా ణం చేశారు. ఈ ప్రయాణంలో తమ వద్ద ఉన్న 30000 విలువచేసే మొబైల్ ఫోన్ బస్సులోని మరిచిపోయి బస్సు దిగిపోయారు, ఆ మొబైల్ ఫోన్ బస్సులో డ్రైవర్ గుర్తించి సదరు డిపో డిపో అధికారులకు మొబైల్ ఫోన్ అందజేశారు, సదరు మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న పాసింజర్ వచ్చి అడగగా అతని యొక్క వివరాలు తెలుసుకుని స్టేషన్ మేనేజర్ పెదమజ్జి సత్యనారాయణ సమక్షంలో మొబైల్ ఫోన్ ఇవ్వడం జరిగింది. ఎంతో విలువైన మొబైల్ ఫోన్ తిరిగి ఇవ్వడంతో ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

చీపురుపల్లి నియోజకవర్గ సమస్యలపై ముఖ్యమంత్రికి వినతి సమర్పించిన కిమిడి

విశాలాంధ్ర - చీపురుపల్లి : చీపురుపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలపై వినతి పత్రాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు చీపురుపల్లి శాసన సభ్యుడు కిమిడి కళా వెంకట్రావు మంగళవారం అందజేశారు. చీపురుపల్లిలో నెలకొన్న ప్రధాన సమస్యలైనా వంద పడకల ఆసుపత్రి అభివృద్ధి, పశు వైద్య కళాశాల నందున్న దీర్ఘకాలిక సమస్యలు, ఎంతో కాలంగా మరమ్మతులకు నోచుకోని అధ్వాన రహదారులు నిర్మాణం తదితర సమస్యలను సత్వరమే పరిష్కరించాలంటూ చీపురుపల్లి శాసనసభ్యుడు మాజీ మంత్రి పోలీస్ బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకట్రావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అమరావతిలో కలిసి నివేదికలను సమర్పించారు.. ప్రధానంగా %=జుజూ%, సమస్య లపైన, చీపురుపల్లి ఏరియా ఆసుపత్రి ను 100పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయుటగూర్చి, అలాగే నియోజకవర్గం లో గల పలు రోడ్ల మరమ్మత్తులు, కొత్తగా రోడ్ల నిర్మాణం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా తీసుకొన్న జలజీవన్ మిషన్, గరివిడిలో పశు వైద్యశాలలో గల వివిధ సమస్యలు, తదితర అంశాలపైన వినతిపత్రాలను అందజేస్తూ పరిష్కారమునకు సత్వరమే తగు చర్య తీసుకోవాలని ఆయన కోరారు. ఈ మేరకు అన్ని అంశాలు పైన ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడం జరిగింది అని చీపురుపల్లి శాసనసభ్యుడు కార్యాలయం నుంచి స్థానిక విలేకరులకు తెలియ చేశారు.

మూడున్నర కేజీలు గంజాయితో ఇద్దరు అరెస్టు

విశాలాంధ్ర - గొలుగొండ : తమకు ముందస్తుగా అందిన సమాచారం మేరకు మంగళవారం మధ్యాహ్నం రత్నంపేట, ఏ ఎల్ పురం జంక్షన్ లో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా మూడున్నర కేజీల గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని ఎస్సై వై తారకేశ్వరరావు తెలిపారు. వీటికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలు కు చెందిన చల్ల నాగ శ్రీనివాస్, మామిడి వీర శివ సాయి దుర్గ బైక్ పై గంజాయి తరలిస్తుండగా పట్టుబడ్డారని తెలిపారు. వారి వద్ద నుండి గంజాయిని, బైకు, సెల్ ఫోను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

వ్యాన్ల ద్వారా బియ్యం పంపిణీ నిషేధించడం ద్వారా అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి

విశాలాంధ్ర - చీపురుపల్లి : రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ద్వారా పంపిణీ చేస్తున్న పిడిఎస్ బియ్యమును వ్యాన్ ద్వారా పంపిణీ చేయడం నిషేధించడం ద్వారా అక్రమ రవాణాను అడ్డుకోవచ్చునని రాష్ట్ర సివిల్ సప్లయిస్ కమిటీ డైరెక్టర్ గద్దే బాబురావు అన్నారు. ఈనెల 23వ తేదీన విజయవాడలో జరిగిన రాష్ట్ర సివిల్ సప్లై బోర్డు కమిటీ మొదటి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు... రాష్ట్ర సివిల్ సప్లై శాఖ మంత్రి దానం నాగేందర్ అధ్యక్ష అధ్యక్షతన జరిగిన సివిల్ సప్లైస్ కమిటీ మొదటి సమావేశంలో గద్దె కొన్ని సూచనలు చేశారు.. రాష్ట్రవ్యాప్తంగా డీలర్లకు ఉన్నటువంటి సమస్యలను వారికి వచ్చే కమిషన్ను పై చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు. ఫుడ్ కమిటీ సమావేశాలను జరిపే వారం రోజులు ముందర ఎజెండాను సభ్యులందరికీ తెలియజేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర ఫుడ్ కమిటీ సమావేశాలను ఎప్పుడూ విజయవాడలోనే కాకుండా రాజమండ్రి విశాఖపట్నం రాయలసీమ. తదితర ప్రాంతాల్లో కూడా నిర్వహించాలని ఆయన అన్నారు.. రైస్ మిల్లుల నందు తూనికే కేంద్రాల యందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ధాన్యం కొనుగోలులో తేమశాస్త్రం మట్టి తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.. ధాన్యం సేకరణలో రైతులకు ఎప్పటికప్పుడు డబ్బులు వేస్తున్నది లేనిది పరిశీలించాలని ఆయన సూచించారు.

అధికారులు ఇదేనా పారిశుధ్య నిర్మూలన

విశాలాంధ్ర - మునగపాక : పారిశుధ్య నిర్మూలనకు చర్యలు చేపట్టవలసిన అధికారులే నిర్లక్ష్యం వహిస్తే ఏ విధంగా ఉంటుంది అనడానికి నిదర్శనమే స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం. వెనుక భాగంలోనూ,అదేవిధంగా వెలుగు ఆఫీస్ ప్రాంగణంలో రోజులు తరబడి చెత్త నిల్వలు పేరుకుపోయి పంచాయతీ సిబ్బంది, ఆయా ఆఫీసుల సిబ్బంది స్పందించక పోవడం విశేషం. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ ప్రజలను చైతన్యవంతులు చేస్తున్న అధికారులే తమ కార్యాల యాల వద్ద ఇటువంటి చెత్తకుప్పలపై స్పందించక పోవడం శోచనీయం. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆఫీసుల వద్ద పారిశుధ్య మేరకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఏపీ మోడల్ స్కూల్‌ను డీఈఓ సందర్శన

విశాలాంధ్ర - చీడికాడ : మండలంలోని మంచాల ఏపీ మోడల్ స్కూల్ ను అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావు నాయుడు సందర్శించారు ఈ సందర్భంగా టెన్త్ ఇంటర్మీడియట్ విద్యార్థులతో పరీక్ష సన్నద్ధత విద్య యొక్క ఆవశ్యకతను గురించి వివరించారు విద్యార్థులు తయారు చేసిన రోబోను చూసి తయారీ విధానం వాటి వలన ప్రయోజనాలు అడిగి తెలుసుకున్నారు.పాఠశాల యొక్క పనితీరు విద్యార్థుల యొక్క ప్రగతిని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

రూ.కోటి 80 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు శంకుస్థాపన

విశాలాంధ్ర - మాకవరపాలెం : రోడ్డు నిర్మాణ పనులకు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు శంఖుస్థాపన చేశారు. గిడుతూరు నుంచి కోటవురట్ల మండలం సుంకపూర్ గ్రామానికి రోడ్డు వేసేందుకు రూ. 1.80 కోట్లు మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో రోడ్డు పనులు చేపట్టేందుకు స్పీకర్ గిడుతూరులో మంగళవారం శంఖుస్థాపన చేశారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గ్రామంలో తొలిసారిగా ప్రవేశించడంతో మహిళలు హారతులు పట్టి ఆహ్వానించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, ఎన్నికల హామీ మేరకు 1.80 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతున్నాయని, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడటం ద్వారా మరింత అభివృద్ధి సాధించనున్నట్లు తెలిపారు. గిడుతూరు స్మశాన వాటికకు 10 లక్షలు మంజూరు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వివి రమణ, నియోజకవర్గం ఇంచార్జ్ సూర్యచంద్ర, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు కాశీ నాయుడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రాము నాయుడు గిడుతూరు మాజీ సర్పంచ్ చినబాబు, గిడుతూరు మండల టిడిపి కార్యనిర్వహణాధికారి బుచ్చి రాంప్రసాద్ భీమ బోయిన పాలెం సర్పంచ్ నందకిషోర్ జడ్ గంగవరం సర్పంచ్ దుంగల వెంకటరమణ జంగాలపల్లి మాజీ సర్పంచ్ సింగంపల్లి రమణ మాజీ టిడిపి మండల మహిళ రమణమ్మ పైడిపాల టిడిపి నాయకులు సిద్దబత్తుల శ్రీను, మండల ఐ టి డి పి అధ్యక్షుడు పైల విక్రమ్ కుమార్ తూటిపాల టిడిపి నాయకులు రమణబాబు, కొండల అగ్రహారం ఎంపీటీసీ శంకర్రావు మాకవరపాలెం ఉప సర్పంచ్ లాలం రాము , టీడీపీ నేతలు, అధికారులు పాల్గొన్నారు.

నిరసన ర్యాలీకి వైకాపా 'సిద్ధం'......!

విశాలాంధ్ర - రాజాం : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు విస్మరించి విద్యుత్ ఛార్జీలు పెంచేందుకు నిర్ణయించడాన్ని నిరసిస్తూ వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈ నెల 27న రాజాంలో వైకాపా ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు పార్టీ నియోజకవర్గం ఇన్చార్జ్ డా. తలే రాజేష్ తెలిపారు. స్థానిక అంబేద్కర్ జంక్షన్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం అక్కడ నుండి శ్రీకాకుళం రోడ్డులో గల విద్యుత్ సబ్ స్టేషన్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఈ మేరకు ఆయన వాల్పోస్టర్ ను విడుదల చేసారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాలవలస శ్రీనివాసరావు, లావేటి రాజగోపాల నాయుడు, బండి నర్సింగులు, యాలాల వెంకటేష్, పిట్టా జగదీశ్వరరావు, ఆశపు సూర్యం, తదితరులు పాల్గొన్నారు. 27వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రారంభమవ్వనున్న కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

విజయ గణపతికి పంచామృత అభిషేకాలు

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : హస్త నక్షత్రం సందర్భంగా రామనారాయణం లో మంగళవారం శ్రీ విజయ గణపతి స్వామివారికి పంచామృత అభిషేకాలు చేపట్టారు.అర్చకులు చాణక్య ఆధ్వర్యంలో వేదమంత్రాలు నడుమ విజయ గణపతి కి ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఉత్సవంలో ఎన్‌సిఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ ,నీరజవల్లి దంపతులు పాల్గొన్నారు.